# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 297, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 09- జనవరి - 2025


## 'భారత్ పోల్' పోర్టల్‌ను ప్రారంభించిన అమిత్ షా ..
## విదేశాలకు పారిపోయే నేరస్తులకు బిగ్ షాక్




విదేశాలకు పరారైన నేరస్తులను తిరిగి తీసుకువచ్చేందుకు 'భారత్‌పోల్' విభాగం దోహదపడుతుందన్న అమిత్ షా

అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తు వేగవంతం కోసం 'భారత్‌పోల్'

ఇకపై రాష్ట్రాల పోలీసులు కూడా ఇంటర్‌పోల్‌ను నేరుగా సంప్రదించవచ్చన్న అమిత్ షా

## ఆ ఛాన్స్ లేదు.. ట్రంప్ కు తేల్చిచెప్పిన ట్రూడో



అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కెనడా కలిసే ఛాన్స్ లేదని తేల్చిచెప్పిన తాత్కాలిక ప్రధాని

కెనడా ప్రజలు అమెరికాలో కలిసి పోవాలని కోరుకుంటున్నారంటూ ట్రంప్ వ్యాఖ్యలు

ఆ విషయం ట్రూడోకు తెలుసు కాబట్టే ప్రధాని పదవికి రాజీనామా చేశాడన్న ట్రంప్

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి..
## కానీ జడ్జిల జీతాలకు ఉండవా



రాష్ట్ర ప్రభుత్వాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం

జడ్జిల జీతాలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,:** న్యాయమూర్తుల జీతాలు,

## కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ధి పొందలేదు



- ఏఐసీసీ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదు... వ్యవస్థీకృత క్రూరత్వమని ఆగ్రహం
- ఏడాది పాలనలో మహిళలపై నేరాలు పెరిగాయన్న సంజయ్

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది

: విశాఖ సభలో ప్రధాని మోదీ

విశాఖలో కూటమి సభ

ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుందన్న ప్రధాని మోదీ

ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి

ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ



విశాఖ: విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. "ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో మిగతా..2లో

## అక్రమ కేసులు పెట్టి కేటీఆర్‌ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు



రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో కోతలు, ఎగవేతలు... కాదంటే కేసులు అని విమర్శ

సమస్యలపై దృష్టి మళ్లించేందుకే అక్రమ కేసులు పెట్టారని మండిపాటు

ఏడాది పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్న హరీశ్ రావు

హైదరాబాద్, : కేటీఆర్ మీద అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో కోతలు, ఎగవేతలు... కాదంటే కేసులు మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు...
## ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



ఇంటర్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వం

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని వెల్లడి

సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామన్న ప్రభుత్వం

## ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన



- వచ్చే మే 1లోగా కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని వెల్లడి
- మార్చి 31లోగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడి
- ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్న టీజీపీఎస్సీ

హైదరాబాద్: ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వచ్చే మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఇందుకోసం, మార్చి 31 లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను

# నెలఖారు నుంచి ప్రజలతోనే...

జెండా మోసిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

సోషల్ మీడియా వినియోగించుకోవాలి..

ఆరు నెలల తిరక్కముందే కరెంటు ఛార్జీలు భారీగా పెంచారు

రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది



తాడేపల్లి: పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక హామీ ఇచ్చారు. కార్యకర్తల విషయంలో ఇప్పటి వరకు ఒకలా చూశాం.. ఇకపై మరోలా చూసుకుంటామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ భరోసాగా ఉంటామని ధైర్యానిచ్చారు. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. తాడేపల్లిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యతిరేక రావడానికి కనీసం ఏడాదైనా పడుతుంది కదా అని అందరూ అనుకుంటారు.కానీ, ఆరు నెలలకే కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో హామీలను పూర్తిగా గాలికొదిలేశారు. ప్రతీ ఇంట్లో ఇదే చర్చ కొనసాగుతోంది. మనం ఇచ్చిన పథకాలను రద్దుచేశారు, అవి అమలు కావడంలేదున్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ హామీలు గుప్పించారు. చాలామంది శ్రేయోభిలాషులు వచ్చి.. చంద్రబాబులా హామీలు ఇవ్వాలని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు వ్యక్తిత్వం, విశ్వసనీయ ఉండాలి. అలాంటి వారికే విలువ ఉంటుంది. ఒక నాయకుడిగా మనం ఒక మాట చెప్పినప్పుడు ప్రజలు దాన్ని నమ్ముతారు. ఆ మాట నిలబెట్టుకున్నామా? లేదా? అని చూస్తారు.

## మన 'నమో' ప్రధాని అనే మాటకు అర్థం మార్చారు

2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందని దేశంగా మార్చేందుకు నమో కృషి

త్వరలోనే మెగా డీఎస్సీ రాబోతోంది

ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందంటే అందుకు కారణం నమో



**అమరావతి,:** విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ సభలో ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ ఆసక్తికర ప్రసంగం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని నమో పేరిట వేనోళ్ల కొనియాడారు. "సిటీ ఆఫ్ డెస్టినీకి వచ్చిన నరేంద్ర మోదీకి హృదయపూర్వకం స్వాగతం పలుకుతున్నాం. ప్రతి భారతీయుడి హృదయంలో నమో ఉన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందంటే అందుకు కారణం నమో. ఆయన ప్రధాని అనే పదానికి అర్థం మార్చారు. గతంలో ప్రధానులుగా ఉన్నవారు కేవలం ప్రధానిగానే ఉంటే... నేడు మన నమో ప్రజలమనిషిగా మారారు. నమో విజన్ ఎప్పుడూ ప్రపంచస్థాయిలో ఉంటుంది... కానీ ఆయన హృదయం మాత్రం భారత్ తోనే ఉంటుంది. నమో అంటే పేదల విశ్వాసం... పేదల చిరునవ్వు నమో... యువత భవిత నమో... మహిళల ఆత్మగౌరవం నమో. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందని దేశంగా మార్చేందుకు నమో కృషి చేస్తున్నారు. విజన్ ఉన్నవారు దునియా అంతా చూస్తారు. చంద్రబాబు విజన్ 2020 అంటే కొందరు ఎగతాళి చేసి వెటకారంగా మాట్లాడారు. హైదరాబాద్ వెళ్లి చూస్తే ఆయన విజన్ లో చెప్పిన ప్రతి మాట నిజమైంది. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047

## మోదీ వైజాగ్ పర్యటన నేపథ్యంలో షర్మిల ట్వీట్



- విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్న షర్మిల
- ప్రత్యేక హోదాను అటకెక్కించారని విమర్శ
- వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని మండిపాటు

## మోదీ నిర్దేశకత్వం చంద్రబాబు నాయకత్వం...
## ఇదే మా పంథా: పవన్ కల్యాణ్



**అమరావతి,:** ఒక సదుద్దేశం, ఒక సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది ఒక నిరర్థకమైన నడకగా చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్

## 'భారత్ పోల్' పోర్టల్‌ను ప్రారంభించిన అమిత్ షా ..
# విదేశాలకు పారిపోయే నేరస్తులకు బిగ్ షాక్

**న్యూఢిల్లీ,:** దేశంలో పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇక్కడి దర్యాప్తు సంస్థలకు చిక్కకుండా ఇతర దేశాలకు పరారై అక్కడ ఎంజాయ్ చేస్తున్న వారి ఆటలు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భాగంగా భారత్‌పోల్ పోర్టల్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. విదేశాలకు చెక్కేసిన నేరస్తులను దర్యాప్తు సంస్థలు భారత్ తిరిగి తీసుకువచ్చేందుకు 'భారత్‌పోల్' విభాగం దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తును వేగవంతం చేసేందుకు 'భారత్‌పోల్' ను తీసుకొచ్చామని అమిత్ షా తెలిపారు. ఇప్పటి వరకు ఇంటర్‌పోల్‌తో భారత్ తరపున సీబీఐ మాత్రమే సమన్వయం చేసుకునేదని, ఇకపై భారత్‌పోల్ పోర్టల్ ద్వారా దేశానికి చెందిన ప్రతి దర్యాప్తు సంస్థ, అన్ని రాష్ట్రాల పోలీసులు నేరుగా ఇంటర్‌పోల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకు గానూ మూడు నేర చట్టాలపై రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను సీబీఐ తీసుకుంటుందని అమిత్ షా వెల్లడించారు. ఇకపై లెటర్లు, ఈమెయిల్స్, ఫ్యాక్సులు వంటి పాత తరహా కమ్యూనికేషన్ వ్యవస్థ స్థానాన్ని భారత్‌పోల్ పోర్టల్ భర్తీ చేస్తుంది. డిజిటల్ మాధ్యమంలో వేగంగా సమాచార బదిలీ జరుగుతుంది. సీబీఐ, ఇంటర్‌పోల్ మధ్య కమ్యూనికేషన్ గతం కంటే మెరుగవుతుంది.

# ఆ ఛాన్సే లేదు.. ట్రంప్ కు తేల్చిచెప్పిన ట్రూడో

నేషనల్ డెస్క్: అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 51 వ రాష్ట్రంగా కెనడా కలిసిపోవాలంటూ డొనాల్డ్ ట్రంప్ పదే పదే చేస్తున్న వ్యాఖ్యలపై కెనడా తాత్కాలిక ప్రధాని జస్టిన్ ట్రూడో తాజాగా స్పందించారు. కెనడా ఎన్నటికీ అమెరికాలో కలవబోదని, అసలు ఆ ఛాన్సే లేదని తేల్చిచెప్పారు. ఈమేరకు ట్రంప్ వ్యాఖ్యలను ఉద్దేశించి ట్రూడో తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ పెట్టారు. అమెరికా, కెనడా దేశాల మధ్య స్నేహబంధం వల్ల ఇరు దేశాలకు ప్రయోజనం ఉందన్నారు. రెండు దేశాలు పరస్పరం ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలపై కెనడా విదేశాంగ మంత్రి కూడా స్పందించారు. కెనడా ఎప్పటికీ వెన్ను చూపదని, తమ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పారు. బెదిరింపులకు, ప్రలోభాలకు కెనడా ప్రజలు తలవంచరని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన కారణాలు, అవసరాలను సాకుగా చూపి కెనడాను అమెరికాలో విలీనం చేయాలనే ఆలోచన ఎన్నటికీ కార్యరూపం దాల్చబోదని తేల్చిచెప్పారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇండియా, కెనడాలపై టారిఫ్స్ పెంచుతానని ప్రకటించారు. దీంతో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఫ్లోరిడా వెళ్లి ట్రంప్ ను కలుసుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ కు ట్రూడో అభినందనలు తెలిపారు. కెనడాపై విధిస్తున్న పన్నుల విషయంపై చర్చ సందర్భంగా.. 'కెనడాను అమెరికాలో కలిపేయండి, యూఎస్ లో 51వ రాష్ట్రంగా మారిపోండి. అప్పుడు ఎలాంటి పన్నులు ఉండవు' అంటూ ట్రంప్ కెనడా ప్రధానికి వ్యంగ్యంగా సూచించారు. ఆ తర్వాత కూడా పదే పదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. సోమవారం ట్రూడో రాజీనామా చేసిన సందర్భంలోనూ అమెరికాలో కెనడా కలిసిపోవాలంటూ ట్రంప్ ట్వీట్ చేశారు.

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి..
# కానీ జడ్జిల జీతాలకు ఉండవా

**న్యూఢిల్లీ,:** న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత పథకాలకు మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఉచితాలకు డబ్బులు ఉంటాయి కానీ జడ్జిల జీతాల చెల్లింపునకు మాత్రం ఉండవా?" అని నిలదీసింది. దేశంలోని న్యాయమూర్తులకు చాలీచాలని జీతాలు, పదవీ విరమణ అనంతరం అందుతున్న అరకొర ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ్జిలు బీఆర్ గవాయ్, ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవలి జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రకటించిన 'లడ్కీ బెహన్' పథకం, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ ప్రకటించిన 'మహిళా సమ్మాన్ యోజన', కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్థిక హామీలను ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. "జడ్జిలకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ఆర్థిక పరిమితులను సూచిస్తుంటాయి. అయితే, ఎన్నికల సమయంలో మాత్రం 'లడ్కీ బెహన్' వంటి ఉచితాలు ప్రకటిస్తుంటారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు రూ.2,100 లేదా రూ.2,500 చెల్లిస్తామంటూ ఆర్థిక వాగ్దానాలు చేయడం మనం చూశాం" అని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ధి పొందలేదు

**హైదరాబాద్, :** తెలంగాణ మహిళలు ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏఐసీసీ ఫేక్ న్యూస్ ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని... మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. తెలంగాణలో ఏడాది వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ అబద్ధాల, దోపిడీదారు, విధ్వంసకర పార్టీగా మారిందని ఆరోపించారు.

## అక్రమ కేసులు పెట్టి కేటీఆర్‌ను
# ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు

మొదటి పేజి తరువాయి

కాదంటే కేసులు మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దృష్టి మళ్లింపు తప్ప ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారని విమర్శించారు. ఢిల్లీకి కమీషన్లు పంపించేందుకు డబ్బులు ఉన్నాయి కానీ ప్రజల పథకాల కోసం లేవా? అని నిలదీశారు. అవినీతి పాలనను ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తే... వాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోతలు పెట్టిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన వాటిని కూడా ఎగవేస్తున్నారు. ప్రశ్నించే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి మించి రేవంత్ రెడ్డి సాధించిందేమీ లేదన్నారు. పథకాలు ఎగ్గొట్టినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని తాను అన్నందుకు తనపై మానకొండూరులో కేసు పెట్టారని మండిపడ్డారు. పోలీస్ స్టేషన్‌కు రమ్మని తనకు నోటీసుల మీద నోటీసులు వస్తున్నాయన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్స్ ఫలితాలు విడుదలయ్యేలా చూస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

టీజీపీఎస్సీ గ్రూప్ 3 ప్రిలిమినరీ కీ విడుదల

రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించింది. మూడు పేపర్లకు నిర్వహించిన ఈ పరీక్షలకు 5.36 లక్షల మంది హాజరయ్యారు.

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు...
# ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



**అమరావతి,:** ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు. సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది

మొదటి పేజి తరువాయి



దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధిత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

# నెలఖారు నుంచి ప్రజలతోనే..

మొదటి పేజి తరువాయి

ఒక నాయకుడిగా మనం ఒక మాట చెప్పినప్పుడు ప్రజలు దాన్ని నమ్ముతారు. ఆ మాట నిలబెట్టుకున్నామా? లేదా? అని చూస్తారు. అమలు కాకపోతే.. ఆ నాయకుడి విలువ పోతుంది. అందుకనే మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. ఎన్నికల సమయంలో మేనిఫెస్టో సందర్భంగా ప్రజంటేషన్ ఇచ్చాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మేనిఫెస్టోను మనం అమలు చేశాం.

జగనే కరెక్ట్ అంటున్నారు..

బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ నెలలో ఏ క్యాలెండర్ అమలు చేస్తామో క్యాలెండర్ విడుదల చేశాం. ప్రజల సంతోషం కోసం నిరంతరం తాపత్రయ పడ్డాం. మనం చేస్తున్న హామీలకు ఇంత ఖర్చు అవుతోంది, చంద్రబాబు హామీల అమలు చేయాలంటే రూ.1.72లక్షలకోట్లు ఇవ్వాలి అని చెప్పాను. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్రలేపడమే అని సూచించాను. పులినోట్లో తలకాయపెట్టడమే అని చెప్పాను. ఈరోజు ఆ వీడియోలు చూస్తే.. జగన్ కరెక్టుగానే చెప్పాడనుకునే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రతీనెలా ఏదో పథకం ద్వారా ప్రజలకు మేలు చేశాం. చంద్రబాబుకు, జగన్‌కు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారు. ఏ పథకమైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు డోర్ డెలివరీ జరిగేది. మరి చంద్రబాబు పాలనలో ఎందుకు ఇలా జరగడంలేదు?. ఎందుకు చంద్రబాబు మనలా చేయలేకపోతున్నాడు?. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. మరి చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ ప్రతీ ఇంట్లోనూ జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉండి ఉంటే.. ప్రతీనెలా ఏదో పథకం వచ్చేది. ఐదేళ్ల పాటు షెడ్యూల్ ఇచ్చి పథకాలు అమలు చేసినట్టు చెప్పారు.

బాబు బాదుడు..

కేవలం ముఖ్యమంత్రి మారడంతో ఇవి ఇప్పుడు జరగడం లేదు. మన పార్టీలో ఏ నాయకుడైనా గర్వంగా తలెత్తుకుని ఏ ఇంటికైనా వెళ్లగలడు. మనం చెప్పినవి చేసి చూపించాం. అబద్ధాలు చెప్పలేదు, మోసాలు చేయలేదు. అధికారం కోసం ఏ గడ్డినా మనం తినలేదు. ఇప్పుడు కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరు, వారికీ ఆ ధైర్యంకూడా లేదు. ప్రజలు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు. మరోవైపు బాదుడే బాదుడు కనిపిస్తోంది. ఆరు నెలల తిరక్కముందే కరెంటు ఛార్జీలు భారీగా పెంచారు. గ్రామీణ రోడ్లలో టోల్‌గేట్లు కూడా



పెడుతున్నారు. నేషనల్ హైవేల మీదలానే టోల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతున్నాయి. స్థలాల్లోని పాత ఇళ్ల మీద కూడా ఛార్జీలు వేస్తున్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించడం లేదు. మనం ప్రతీ మూడు నెలలకూ విద్యా దీవెన కింద డబ్బులు చెల్లించాం. విద్యా దీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఆరోగ్యశ్రీ కింద వేయి ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం. ఆరోగ్య ఆసరా కూడా అమలు చేశాం. ఈ 8 నెలల కాలంలోనే రూ.3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిపెట్టారు. పేదవాడు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉచితంగా వైద్యం అందుకునే పరిస్థితి ఎక్కడా లేదు. ఉచిత పంటల బీమా గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తానన్న రూ.20వేలు ఇవ్వలేదు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిపాలన.. ఈ నాలుగు రంగాలను చూసుకోవడమే ప్రభుత్వం బాధ్యత. కానీ, ఈ నాలుగు రంగాల్లో పరిస్థితి దారుణంగా ఉంది.

రెడ్ బుక్ రాజ్యాంగమే..

రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది. ఇంటి వద్దకే డోర్ డెలివరీ పరిపాలన నుంచి తిరిగి టీడీపీ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మనం ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు తోడుగా ఉన్నవారే నాయకులుగా ఎదుగుతారు. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసింది. చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. పార్టీని వ్యవస్థీకృతంగా తీర్చిదిద్దాలి. ప్రతీ గ్రామంలో కూడా పార్టీ నిర్మాణం ఉండాలి. కమిటీల ఏర్పాట్లన్నీ కూడా పూర్తి కావాలి.

నెలఖారు నుంచి ప్రజలతోనే..

నేను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తాను. ప్రతీ వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేస్తాను. ప్రతీ రోజూ రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటాను. మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ పార్టీ బలోపేతం కావాలి. గ్రామస్థాయి కమిటీలు, బూత్ కమిటీలు ఇవన్నీ కూడా బలోపేతం కావాలి. సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా ఉపయోగించుకోవాలి. కేవలం మనం చంద్రబాబుతో యుద్ధం చేయడం లేదు. చెడిపోయి ఉన్న మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం. వీరిని ఎదుర్కోవాలంటే.. సోషల్ మీడియా ద్వారానే సాధ్యం అవుతుంది.

సోషల్ మీడియా వినియోగించుకోవాలి..

గ్రామస్థాయిలో ఉన్న ప్రతీ కమిటీ సభ్యుడు కూడా సోషల్ మీడియాను వినియోగించుకోవాలి. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావాలి. అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించాలి. ఇచ్చిన హామీల అమలుకు పట్టుబట్టాలి. చంద్రబాబుని నిలదీసే కార్యక్రమం చేయాలి. దాదాపు మూడున్నర లక్షల పెన్షన్లు కట్ అయిపోయాయి. ఇక దివ్యాంగుల మీద కూడా బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నారు. కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం. ఇకపై మరోలా చూస్తాం. మనం కూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది. జెండా మోసిన ప్రతీ కార్యకర్తకు భరోసాగా ఉంటాం. అన్యాయానికి గురైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం. మీకు అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి. వారిని చట్టం ముందు కచ్చితంగా నిలబెడతాం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను' అని భరోసా ఇచ్చారు.

# మన 'నమో' ప్రధాని అనే మాటకు అర్థం మార్చారు

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ వెళ్లి చూస్తే ఆయన విజన్ లో చెప్పిన ప్రతి మాట నిజమైంది. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించారు. ఇక, గత ప్రభుత్వ నిర్వాకంతో వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ అందించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు మన సీబీఎన్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. రూ.1000 పెన్షన్ పెంచేందుకు గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది... కానీ మన సీబీఎన్ ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ రూ.1000 పెంచారు. మూసేసిన అన్న క్యాంటీన్లు తెరిపించారు... దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ రాబోతోంది... దటీజ్ సీబీఎన్. చరిత్రలో నిలిచిపోయే రోజు. రాష్ట్ర దశ, దిశ మార్చే రూ.2 లక్షల కోట్ల విలువ చేసే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయబోతున్నారు. ఉత్తరాంధ్ర కల అయిన విశాఖ రైల్వే జోన్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్, పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, అనేక రోడ్ల ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబోతున్నారు. అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. మోదీ మూడోసారి ప్రధాని అయ్యారు. 2014 నుంచి 19 వరకు జరిగిన అభివృద్ధిని మీరంతా చూశారు. అదే 2019 నుంచి జరిగిన విధ్వంసాన్ని కూడా అందరూ చూశారు. మరోసారి మోదీకి ఏపీ ప్రజల తరఫున బేషరతుగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. నార్త్, ఈస్ట్, సౌత్, వెస్ట్... ఇలా ఎక్కడికి వెళ్లినా ఒకటే మేనియా... అదే నమో మేనియా... అందరికీ నమస్కారం... జైహింద్" అంటూ నారా లోకేశ్ తన ప్రసంగం ముగించారు.

# మోదీ వైజాగ్ పర్యటన నేపథ్యంలో షర్మిల ట్వీట్




**అమరావతి,:** ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు విశాఖ పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా రూ. 2 లక్షల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల స్పందిస్తూ ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'చంద్రబాబు గారు... మీరు మోదీ కోసం ఎదురు చూస్తుంటే... ఆయన ఇచ్చిన వాగ్దానాల కోసం రాష్ట్రం ఎదురు చూస్తోంది. విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజానీకం ఎదురు చూస్తోంది. తిరుపతి వేదికగా మీ సమక్షంలోనే రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా అన్నారు. 10 ఏళ్లు కాదు 15 ఏళ్లు కావాలని మీరు అడిగారు. మాటలు కోటలు దాటాయి తప్పిస్తే... చేతలకు దిక్కులేదు. రాష్ట్రానికి సంజీవని లాంటి హోదా హామీని అందరు కలిసి ఆటకెక్కించారు' అని షర్మిల విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన పాపాన పోలేదని షర్మిల దుయ్యబట్టారు. ఢిల్లీని తలదన్నే రాజధాని కట్టలేదని, పారిశ్రామిక కారిడార్ల స్థాపన జరగలేదని, 10 ఏళ్లు దాటినా పోలవరం నుంచి చుక్క నీరు పారలేదని, కడప స్టీల్ కట్టలేదని, విశాఖ ఉక్కును రక్షించలేదని విమర్శించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల్లో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాష్ట్రానికి ఇచ్చింది లేదని మోదీపై విమర్శలు గుప్పించారు. విశాఖకు వస్తున్న ప్రధాని మోదీతో ప్రత్యేక హోదా ప్రకటన చేయించాలని, విభజన హామీలపై క్లారిటీ ఇప్పించాలని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదని ప్రకటన చేయించాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ను కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు.

# మోదీ నిర్దేశకత్వం చంద్రబాబు నాయకత్వం...

మొదటి పేజి తరువాయి



కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్ అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన ప్రజావేదిక సభకు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. "కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ అయి తీరుతుంది. భారత్ ను ప్రపంచ దేశాల్లో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న మన ప్రియతమ ప్రధానికి నా తరఫున, ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరఫున హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించి, రెవెన్యూ మంత్రిగా, ఆర్థికమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి, టీడీపీ రథ సారథి అయి, నాలుగోసారి ముఖ్యమంత్రి అయి, తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాజకీయ ఉద్ధండులు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నా హృదయపూర్వక నమస్కారాలు. నా సహచర మంత్రి నారా లోకేశ్ కు, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, బీజేపీ నేతలకు పేరుపేరునా నమస్కారాలు. మాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా నమస్కారాలు. ప్రధాని మోదీ 7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.2.10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అవినీతితో కూరుకుపోయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక విలవిల్లాడుతున్న తరుణంలో మీరు మా కోసం నిలబడ్డారు. లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో మాకు అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. 24 గంటలు తాగునీరు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు వేయగలుగుతున్నామంటే అందుకు కారణం మోదీ గారు వెన్నుతట్టి మద్దతుగా నిలుస్తున్నారు. గత ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏపీ అంధకారంలో మునిగిపోయినప్పుడు... ఆంధ్రాకు ఇక ఎలాంటి అవకాశమే లేదు అనుకున్న సమయంలో... ఇటువంటి స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రానే అనుకునేలా చంద్రబాబు నాయకత్వంతో ప్రధాని మోదీ నిర్దేశకత్వంలో వారి సూచనలు, సలహాలతో మా మంత్రి వర్గం, కార్యకర్తలు అభివృద్ధిలో భాగమవుతాం. ప్రజలు మాపై నమ్మకం పెట్టారు....ఆ నమ్మకం ఫలితమే ఇవాళ రూ.2 లక్షల కోట్లకు పైగా పనులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని మోదీకి ఆ లక్ష్మీనరసింహస్వామి దీర్ఘాయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## చంద్రబాబు భద్రత మరింత కట్టుదిట్టం..
# అదనంగా కమెండోలతో కౌంటర్ యాక్షన్ టీమ్

### ఇప్పటికే చంద్రబాబుకు ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ, స్థానిక బలగాలతో భద్రత
### విదేశాల్లో శిక్షణ పొందిన కమెండోలతో భద్రత పెంపు
### దాడి చేసిన వారిని తుదముట్టించడమే ఈ కమెండోల లక్ష్యం



**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత మరింత కట్టుదిట్టమయింది. ఆయన భద్రతావలయంలోకి కౌంటర్ యాక్షన్ బృందాలు వచ్చాయి. ఆయన భద్రతలో ఉండే ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ, స్థానిక సాయుధ బలగాలకు అదనంగా ఆరుగురు కమెండోలతో కౌంటర్ యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ కు ఎస్పీజీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. చంద్రబాబుకు మావోయిస్టుల నుంచి ముప్పు ఉన్న నేపథ్యంలో ఆయన భద్రతను కట్టుదిట్టం చేశారు. మన దేశంలో బ్లాక్ క్యాట్ కమెండోలు, ఎన్ఎస్జీ సెక్యూరిటీ కలిగిన అతికొద్ది మంది వ్యక్తుల్లో చంద్రబాబు ఒకరు. చంద్రబాబు భద్రతలో మూడు వలయాలు ఉంటాయి. తొలి వలయంలో ఎన్ఎస్జీ, రెండో వలయంలో ఎస్ఎస్జీ, మూడో వలయంలో దూరంగా ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమెండోలు ఉంటారు. ఏదైనా జరిగితే ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ బృందాలు చంద్రబాబును వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. కౌంటర్ యాక్షన్ టీమ్ మాత్రం దాడికి వచ్చిన వారిని వదలకుండా, వారిని తుదముట్టిస్తుంది. ఈ మేరకు వారికి శిక్షణ ఇచ్చారు. విదేశాలతో పాటు, దేశంలో వివిధ అత్యుత్తమ శిక్షణ ఇచ్చే కేంద్రాలలో వీరికి శిక్షణ ఇప్పించారు. నిన్నటి నుంచి వీరు అధికారికంగా చంద్రబాబు భద్రతావలయంలో చేరారు.

## యల్లారావుకు స్వదేశాంగ మాన శుభాకాంక్షలు తెలిపిన కట్టమూరి ఉమామహేశ్వరరావు (ఈశ)





పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్):పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల పట్టణ మాజీ మున్సిపాలిటీ చైర్మన్, భవనాసి యల్లారావు హైమావతి అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి క్షేమంగా వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు కట్టమూరి ఉమామహేశ్వరరావు.

## మండల భాజపా అధ్యక్షుడి ఎన్నిక ఏకపక్ష నిర్ణయం : మండల బీజేపీ నేతల ధ్వజం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రెంటచింతల మండల భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన ఏకపక్ష నిర్ణయమని పలువురు బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మాచర్ల నియోజకవర్గ కన్వీనర్ వ్యవహరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సూరపరెడ్డి పుల్లారెడ్డి, పల్నాడు జిల్లా సెక్రెటరీ పోలిశెట్టి శ్రీనివాసరావులు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా తొలినాళ్ళ నుంచి పనిచేసే స్థానిక నేతలు,కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేయకుండా, కనీసం జిల్లా యువమోర్చా అధ్యక్షుడు ఎం పూర్ణచంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లిందల వరప్రసాద్ కు సమాచారం ఇవ్వకుండా నేనే రాజు-నేను మంత్రి అన్న తీరులో నియోజకవర్గ కన్వీనర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మండల నూతన అధ్యక్షుడిని ప్రకటన విడుదలలో తమ ప్రమేయం ఉన్నట్లుగా తమ పేర్లు పేర్కొనడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఇది ఎంతవరకు సమంజసమో పార్టీ పెద్దలు వాస్తవాలు తెలుసుకుని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, వారి మనోభావాలు దెబ్బతీసే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలతో పార్టీకి నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గం అధినాయకులు నియంతృత్వ ధోరణి వీడాలని కార్యకర్తల అభిప్రాయ సేకరణ జరిపి పార్టీ కోసం శ్రమించిన వారిని గుర్తించి నూతన అధ్యక్షుడి నియామకం చేపట్టాలని వారు ఈ సందర్భంగా జిల్లా నాయకులకు విజ్ఞప్తి చేశారు. కాగా పార్టీ అభ్యున్నతికి కష్టపడి సేవలందించే నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించేలా అధినాయకుల నిర్ణయాలు ఉండాలని బీజేపీ సీనియర్ నేత పాశం మట్టారెడ్డి సూచించారు.

## విజయవాడలో జరిగే రాష్ట్ర వడ్డెరరాజుల మహాసభను జయప్రదం చేయండి : డాక్టర్ సంజీవ రాయుడు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): జనవరి నెల 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి వడ్డెర్ల మహాసభ జరుగుతుందని ఈ మహాసభలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని వడ్డెర్లందరూ తరలి రావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర ప్రతినిధుల సమావేశంలో జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు మరియు ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ కు 250 కోట్లు నిధులు మంజూరు చేయాలని , గనులలో క్వారీలలో 25 శాతం వడ్డెరలకు రిజర్వ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసారి రాబోయే అసెంబ్లీ సమావేశాలలో వడ్డెరలకి ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయము అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంటు ఉభయ సభలైన లోక్సభ రాజ్యసభలకు పంపాలని కోరారు.

## అయినముక్కల, హసనాబాద్ గ్రామాలలో పొలం పిలుస్తోందికార్యక్రమం




దోర్నాల, మండలం రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలంలో బుధవారముఅయినముక్కల, హసనాబాద్ గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగు చేసిన శెనగ, మిరప పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేసారు. అలాగే గురించి రైతులకు అవగాహనా కల్పించ డం జరిగింది.ఈ కార్యక్రమం లో లు పాల్గొన్నారు.




## గోదావరిఖని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థానిక 6వ. డివిజన్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు తేది 08-01-2025 న శ్రీకారం చుట్టారు. గోదావరిఖని నగరంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం డిగ్రీ కళాశాలకు చెందిన ప్లే గ్రౌండ్ మొత్తం కేటాయించడం వలన కళాశాల విద్యార్థులకు ఆట స్థలం కొరత ఏర్పడినట్లు, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కళాశాల ఆవరణం మధ్య నుండి ప్రవహిస్తున్న మురికి కాలువ డైవర్షన్ పనులు, విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా గారు తోటి అధ్యాపక బృందంతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారికి అందజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ గారి అర్జీ పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గారు సత్వరమే స్పందించి సంబందిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఇదే రోజు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సుందరీకరణ పనులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ మహంకాళీ స్వామి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా గారు ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారికి, కార్పొరేటర్ మహంకాళి స్వామి గారికి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తఫా, ఇతర నాయకులు కాంపెల్లి సతీస్, పాతిపెల్లి ఐలయ్య, గట్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బి. తిరుపతి, పి. సవిత, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. నరేష్, డా. కిరణ్మయితో పాటు డా. శారద, డా. శంకరయ్య, పి. శ్రీదేవి, డా. సురేష్, వి. ఆంజనేయులు, డా. అజయ్ కుమార్, డా. రామకృష్ణ, డా. నరేష్, డా. స్రవంతి, కే. అరుణ, ఎస్. సారయ్య, ఇతర అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు మరియు ఎన్. సి. సి. కాడేట్స్ పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై.....

### ఆర్ ఎఫ్ సి ఎల్ సీఈఓ అలోక్ సింగల్ కు వినతి పత్రాన్ని అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్): లారీ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి లారీ వాహనాలకు లోడింగ్ ఇవ్వాలి ఆర్ ఎఫ్ సి ఎల్ సీఈఓ అలోక్ గారిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గం ఆర్ ఎఫ్ సి ఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎల్కలపల్లి, లక్ష్మీపురం, వీర్లపల్లి తదితర గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ ఎఫ్ సి ఎల్ సి ఈ ఓ అలోక్ కు వినతి పత్రాన్ని అందజేసినరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.అనంతరం ఎమ్మెల్యే రాస్తాపూర్ మాట్లాడుతూఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు, సంక్షేమానికి సహకరించడంలో ఆర్ ఎఫ్ సి ఎల్ ఎల్లప్పుడూముందుడాలన్నారు.ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని వీటిలో మౌలిక సదుపాయాలు, సరైన పారిశుధ్యం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు మరియు నైపుణ్యాభివృద్ధి లేకపోవడం గమనార్హంటు పేర్కొన్నారు.మౌలిక సదుపాయాలఅభివృద్ధి ఎల్కలపల్లిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం. లక్ష్మీపురం తోపాటు వీర్నపల్లి గ్రామాలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్(పునరావాసం మరియు పునరావాసం) ప్యాకేజీని అందించాలని కోరారు.స్థానిక ప్రజలకు 80% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకుస్కాలర్షిప్లనుఅందించాలని పాఠశాలలను అప్గ్రేడ్ చేయాడంతో పాటు యువతకు వృత్తి శిక్షణనుఅందించాలన్నారు.పర్యావరణ పరిరక్షణ ఉచిత ప్లాంటేషన్ మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఆర్ ఎఫ్ సి ఎల్ సి ఎస్ ఆర్ నిధులనుకేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ హెచ్ ఆర్ సోమనాథ్ గారు అధికారులు అజయ్ మరియు పోలీస్ అధికారులు ఎసిపి మడత రమేష్ ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా , కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో నూతన ఇంటిని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్

### లక్ష్మమ్మకు అండగా నిలిచిన సేవ స్పూర్తి అధ్యక్షుడు మడిపల్లి మల్లేష్ ను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సేవ స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో లక్ష్మమ్మ కు నూతనంగా కట్టించిన ఇంటిని ప్రారంభించి ఆ ఇంటి ఆవరణలో మొక్క నాటిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఇందిరమ్మ కాలనీకి చెందిన లక్ష్మమ్మ నివాసం ప్రమాదవశాత్తు గత కొద్ది రోజుల క్రితం దగ్ధమైంది. ఈ మేరకు స్పందించిన సేవా స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మేడిపల్లి మల్లేష్ ఆ



లక్ష్మమ్మకు 75 గజాలలో ఇంటిని నిర్మించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నిరంతరంగా సామాజిక సేవ చేస్తున్న సేవ స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ను వారి బృందాన్ని అభినందించారు. ఇందిరమ్మ కాలనీలోని చెరువు ప్రమాదకంగా మారిందని గతంలో ముగ్గురు చనిపోయారని గుర్తు చేశారు. కొంతమంది కబ్జాదారులు ఈ కాలనీ వాసులను ఆ కుంటలో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించిరని తెలిపారు. ఈ చెరువు కుంట ప్రాంతాన్ని బఫర్ జోన్ పరిధిలోకి తీసుకొస్తున్నారు. నిజమైన అర్హులకు పట్టాలు ఇప్పిస్తానని పేర్కొన్నారు. గత పాలకులు ఇందిరమ్మ కాలనీ దోపిడీకి గురి చేశారని పేదవాళ్ల జీవితాలతో ఆటలు ఆడారని పేర్కొన్నారు. కబ్జాలు చేస్తూ రియల్ ఎస్టేట్ చేసేవారిని గుర్తిస్తామన్నారు. అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తానని దాంట్లో భాగస్వాములైన ఎమ్మార్వో, రెవిన్యూ అధికారులను ఎవరినైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఘటనకు కారకుల్కైన వారిని సస్పెండ్ చేయాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): రాష్ట్రంలోని గురుకులాల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్ ఆరోపించారు. గురుకులాల్లో కొంత కాలంగా ఫుడ్ పాయిజన్ ఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్గా తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి ఘటనలు ఆగడం లేదని ఆరోపించారు. కరీంనగర్ నడిబొడ్డున గల శర్మానగర్లో గల మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఈ ఘటన బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. సోమవారం సాయంత్రం తిన్న ఆహారంతో రాత్రి 12గంటలకు ఒకరి తర్వాత ఒకరు వాంతులు చేసుకున్నారని, దీంతో పాఠశాల సిబ్బంది రాత్రి 19 మందిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ఉదయం మరో నలుగురిని ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వెరసి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. కరీంనగర్లో జరిగిన ఈ ఘటనకు ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని, ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. నిత్యం ప్రధానోపాధ్యాయులను మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గురుకులాల్లో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న నేపథ్యంలో వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా నిత్యం గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులకు విన్నవించాలని అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి కావాల్సిన తాగునీటి సదుపాయాలు, నాణ్యమైన భోజనం, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో పూర్తి స్థాయిలో ఫ్యాన్లు, లైట్లు అన్ని సౌకర్యాలను కల్పించేలా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మెరుగైన విద్య అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వహించకుండా అధికారులు రాష్ట్రంలోని గురుకులాల్లో మరెక్కడా కూడా మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ మనోహర్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఎం మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు.అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. అవుట్ పేషెంట్స్ తో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల మందుల నిలువలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ ఉమామహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తల దాడికి నిరసనగా జిల్లా పార్టీ పిలుపుమేరకు వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, రాస్తారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ న్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడిగే ఆనంద్, బచ్చు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కణతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, మైసొల్ల మచ్చగిరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, మండల కార్యదర్శిలు ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువ మోర్చా జిల్లా పదాధికారులు బుంగమట్ల మహేష్, రేగూరి అమరేందర్, దంతూరి అరుణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆ మనగంటి శివ, కీర్తి వెంకటేశం, బిక్షం, శీను,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత మంగమ్మ ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

### షేక్ ఖాదర్ భాష కొమ్మాలపాటి మాల్యాద్రి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఐద్వా ఉద్యమ నేత మండ్లా మంగమ్మ ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, సిపిఎం జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మంగమ్మ ఎనిమిదవ వర్ధంతి సభ ఎస్.కె మదారమ్మ అధ్యక్షతన జరిగింది. ముందుగా మంగమ్మ చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు మదారమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ మంగమ్మ మహిళల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అన్నారు. మహిళలు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో ఆమె ఎవరు సాటి లేదన్నారు. సారాయి ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకురాలని అన్నారు. మండలంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులను అన్నా తమ్ముడు అని ఆప్యాయంగా పిలిచే గొప్ప నాయకురాలు మంగమ్మ అని, ప్రతి ఒక్కరి నోట అక్క అనే గొప్పగా పిలిపించుకుంటూ మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో జి భానుమతి మహిళా శాఖ కార్యదర్శి కార్యదర్శి రమీజా, మస్తానమ్మ, ధనలక్ష్మి, ఖాదర్ ఉన్నేసా, చల్లా వెంకటేశ్వర్లు ,బి నాగేశ్వరావు, పూలతో నివాళులర్పించారు.

# ఘనంగా జరిగిన ఆత్మీయ సమావేశం భారీగా హాజరైన కార్యకర్తలు

### మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేసిన వేమిరెడ్డి, కాకర్ల



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్ (వింజమూరు): ఉదయగిరి నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలతో వింజమూరులోని ఎస్వీఎస్ కళ్యాణ మండపము నందు ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కూటమి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకుల, కార్యకర్తల కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని వారన్నారు. రాబోవు రోజుల్లో ప్రతి కార్యకర్తకు, అర్హత ఉన్న ప్రతి



ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో మౌలిక వస్తువుల కల్పన, విద్యా వైద్యం సమపాళ్లలో జరుగుతుందని అన్నారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేసిన వేమిరెడ్డి, కాకర్ల ఆత్మీయ సమావేశంలో అర్హత కలిగిన వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ళ ను పంపిణీ చేసి వారికి అండగా నిలిచిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు




వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్, చంద్ర మధుసూదన్ రావు, దేవన బోయిన మధు, ముజ్జే లక్ష్మీనారాయణ, అరవా రవీంద్ర యాదవ్, తెల్లగొర్ల వెంకటయ్య, గుర్రం గోపి, కొత్తలూరి మాధవరావు, ఆరెకొండ వెంకటరత్నం, పందిటి శ్రీనివాసులు, పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గంగపాలెంలో రెవిన్యూ ముగింపు సభ




ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో రెవిన్యూ ప్రక్షాలనకు పూనుకొని రెవిన్యూ సమస్యలతో సతమతమై పోతున్నా ప్రజనికానికి ఊరట కల్పించే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టత్మాకంగా ఏకభికిగా 33 రోజులపాటు రెవిన్యూసదస్సుల పేరిట రేవిన్యూ అధికారులను ప్రజల వద్దకే గ్రామాల్లోకి రెవిన్యూ రికార్డులతో రెవిన్యూ కార్యాలయంలోని కంప్యూటర్ సిస్టం తో పాటు సరంజామా మొత్తం గ్రామాలకు తరలించి గ్రామాల్లో రెవిన్యూ సమస్యలతో సతమతమయ్యే రైతాంగానికి అక్కడే పరిష్కారం మార్గం చూపేందుకు వేదికగా ఈ సదస్సుల నిర్వహణకు పూనుకొని నంవంబరులో ప్రారంబించిన రెవిన్యూ సదస్సులు ప్రారంబించి 2025 జనవరి 8 తేదితో ముగింపు పలికింది. యర్రగొండపాలెం మండలం గంగపాలెంలో రెవిన్యూ ముగింపు సదస్సు జరిగింది. ఈ సదస్సులో తహాశీల్దారు కిలారి బాలకిశోర్ పాల్గొని గ్రామంలోని పలు మౌళిక సమస్యల పరిష్కారం గావించారు, ఈ కార్యాక్రమంలో రెవిన్యూ సిబ్బందితో పాటు ఆగ్రామ మాజీ సర్పంచ్ ,నీటి సంఘం అధ్యక్షులతో పాటు నాగారాజు చలమయ్య ,బక్కయ్య , ఆవుల యోగయ్య , ఆనంద్ ,వెంకటేశ్వర్లు, రెడ్డి మాస్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిదిబ్బల్ల తయారవుతున్న రహదారి పట్టించుకోని పంచాయతీ అధికారులు



యాడికి జనవరి 08 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండలంలోని కమలపాడు రోడ్డు లో రహదారి పక్కనే చెత్తా చెదారం వేయడంతో రహదారి ముగిసిపోయే పరిస్థితి ఏర్పడింది.ప్రజలు ఎన్నోసార్లు మొర పెట్టుకున్న, పంచాయతీ అధికారులు హెచ్చరించిన కూడా కొంతమంది ట్రాక్టర్ యజమానులు మట్టిని, రాళ్లను, సిమెంటు దిమ్మెలను రోడ్డు పక్కనే వదిలేస్తున్నారు. దీనివల్ల నిత్యం ఈ రహదారి గుండా ప్రయాణించే వారు ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ రహదారి గుండా ఈరన్న పల్లె, కమలపాడు, చింతలాయపల్లి బోయరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు, బడికి వెళ్లే విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. గతంలో పలమార్లు పంచాయతీ అధికారులు హెచ్చరించినప్పటికీ అక్కడ ఉన్న రాళ్ల



కుప్పలను చదును చేసి చెత్త వేయకూడదని పంచాయతీ వారు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అది సత్ఫలితాలు ఇవ్వడం లేదు. గతంలో కరెంట్ ఆఫీస్ దాటిన తర్వాత నుంచి కమలపాడు రోడ్డులోని స్మశానాలు దాటేంతవరకు చికెన్ వ్యర్థాలను, మట్టికుప్పలను తోలడం జరిగింది. దీనివల్ల గుంపులు గుంపులుగా కుక్కలు, పందులు అక్కడే ఉండి ఈ రహదారిలో వెళ్లే వారికి ప్రమాదాలు జరగడం జరిగింది.అప్పట్లో ప్రజలు ఫిర్యాదు మరియు పత్రికల్లో వార్తలు రావడంతో చికెన్ వ్యర్థాలను అక్కడ వేయకుండా , మట్టి కుప్పలను పంచాయతీ వారి ఆధ్వర్యంలో చదును చేయడం జరిగింది. కానీ మళ్ళీ షరా మామూలుగా కొంతమంది కొత్త భవనాలు నిర్మించుకునే వారు ఆర్చి వేస్టేజ్ ను, గునాధి కోసం తవ్వే మన్నును, రాళ్ల వ్యర్థాలను మళ్లీ ఇక్కడే పడవేస్తుండడంతో రోడ్డు మొత్తం ముగిసిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ దారి వెంట ఎటువంటి లైట్లు లేకపోవడం చెత్త వేసేవారికి వరంలా మారింది. రాత్రిపూట ఈ దారిన వెళ్లే వాహన యజమానులు ఈ మట్టి కుప్పలను చూసుకోలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. పంచాయతీ వారు స్పందించి ఈ దారి వెంట లైట్లు ఏర్పాటు చేసి ఒక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# జర్నలిస్టు వ్యతిరేక విధానాలపై పోరాడాలి - ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపు!




విజయవాడ, (శుభోదయం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జర్నలిస్టు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి పోరాడాలని ఐజేయూ జాతీయ అధ్యక్షుడు , తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడిగా ఐవి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లోని అంబటి ఆంజనేయులు వేదికపై బుధవారం జరిగిన కార్యక్రమంలో కే. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కే .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని రద్దు చేయడంతో జర్నలిస్టులకున్న కొద్దిపాటి వేతన భద్రత కూడా లేకుండా పోయిందని , గత పదిహేనేళ్లుగా కొత్త వేజ్ బోర్డును నియమించకపోవడంతో పాత వేతనాలే అమల్లో ఉన్నాయని ఆయన అన్నారు. సెంట్రల్ ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీని రద్దు చేసారని , ప్రెస్




కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్వయం ప్రతిపత్తిని నీరుకార్చారని, శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో సుప్రీంకోర్టు వ్యతిరేక తీర్పు చెప్పడం విచారకరమని , న్యాయవ్యవస్థలో కూడా జర్నలిస్టులపై ప్రతికూల భావనలు వ్యక్తం కావడం బాధాకరమని అన్నారు.జర్నలిస్టుల భద్రతకు ప్రజలు రక్షణ కల్పించాలి తప్ప ప్రభుత్వాల నుండి ఆశించవద్దని శ్రీనివాసరెడ్డి హితవు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పదివేలమంది సభ్యులున్న ఏపీయూడబ్ల్యూజే ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగడం హర్షణీయమని అన్నారు. ఐవీ సుబ్బారావును రెండోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ వృత్తి గౌరవం పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రెస్ అకాడమీలు ఏర్పడటానికి గతంలో యూనియన్ చేసిన కృషి కారణమని అన్నారు. నేడు జర్నలిజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. యాజమాన్యాల ధోరణులవల్ల మీడియా విశ్వసనీయత దెబ్బ తిన్నదని అన్నారు. సోషల్ మీడియా లేకపోతే ప్రజలకు అర్ధ సత్యాలు, అవాస్తవాలు మాత్రమే చేరి ఉండేవన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా మరింత బలోపేతం అవుతుందని, అయితే అందులో తప్పు చేసేవారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించదని భావిస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర అధ్యక్షునిగా ఐ.వి.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తొలుత ఎన్నికల అధికారి డి.సోమసుందర్ ప్రకటించారు. ఆమేరకు ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని ఐవి సుబ్బారావు కు అందచేసారు.అధ్యక్షులుగా ఎన్నికైన ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ తాను రెండోసారి ఎన్నికయ్యేందుకు మద్దతు తెలిపిన జర్నలిస్టులకు , ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్రంలో క్లిష్ట సమయంలో చాలామంది వృత్తిపై గౌరవంతో పనిచేశారని , గత పది సంవత్సరాల నుండి జర్నలిస్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు.యూనియన్ కృషితో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు సాధించుకోవడం జరిగిందని చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో యూనియన్ పోరాడుతుందని చెప్పారు. ఈ సమయంలో యూనియన్ నేత అంబటి ఆంజనేయులు లేకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ యూనియన్ సాధించిన విజయాలను వివరించారు.ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ మాట్లాడుతూ 67 ఏళ్లుగా యూనియన్ కొనసాగుతుందంటే సమిష్టిగా పనిచేయడం వల్లే సాధ్యం అయ్యిందన్నారు.ఐజేయు కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన ఐవీ సుబ్బారావు అలంకారప్రాయంగా పనిచేసే వ్యక్తి కాదని చెప్పారు. నిత్యం సమస్యలపై పోరాడే సమర్థత గల వ్యక్తని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి మాట్లాడుతూ 2019 వరకు జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గత వైసిపి పరిపాలనలో అన్ని నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కూన అజయ్ బాబు, కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, దారం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. జయరాజు, రాష్ట్ర యూనియన్ నాయకులు ఎ .జయప్రకాష్ , కే. మాణిక్యరావు, రామసుబ్బారెడ్డి , సామ్నా ప్రధానకార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్, పాల్గొన్నారు. అధ్యక్ష ఎన్నిక ప్రకటన కార్యక్రమానికి 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, జిల్లా శాఖల నాయకులు తరలివచ్చారు.

# ఎస్ ఎస్ జి అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ని కలిసిన. ఎన్ జి ఒ సభ్యులు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష జిల్లా అడిసనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎపిసి టి.శ్రీనివాసులుని సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త సురేష్ రాజ్,ఎన్జీఓ సభ్యులు తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామ సర్పంచ్ సలహా దారులు ఎస్.ప్రతాప్ యాదవ్,రఘు,శేఖర్,శివ శంకర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# తెలుగు పండగల పట్ల నేటితరం విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## ప్రధానోపాధ్యాయులు జేవిఎన్ఆర్ కే శాస్త్రి





( మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ ) (శుభోదయం న్యూస్) : వేల్పుల చిన్న గురవయ్య, శుభోదయం న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని స్థానిక ఇంగ్లీష్ మీడియం కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు జే వి ఎన్ ఆర్ కే శాస్త్రి మాట్లాడుతూ నేటి ఆధునిక తరంలో పండుగల యొక్క విశిష్టత తెలియడం లేదని విద్యార్థులకు తెలుగు పండుగల యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలని ఆయన అన్నారు. తెలుగు ప్రజల పెద్ద పండుగ అయిన సంక్రాంతి మూడు రోజుల పండుగ విశేషాలను గురించి తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి విశేషాలను స్కిట్ రూపంలో తెలియజేస్తూ భోగి మంటలు, కోడి పందాలు, పొంగళ్ళు, బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు, వివిధ రామాయణ ఇతిహాస వేషధారణలతో కార్యక్రమం ఆద్యాంతం ఎంతో వైభవంగా నిర్వహించామన్నారు. విద్యార్థులకు నిర్వహించిన బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు విద్యార్థులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ ఆయన సతీమణి సుశీల కార్యక్రమం ఆద్యంతం వరకు తిలకించారు. ఈ కార్యక్రమంలో కెసిపి హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ శ్రీనివాసు, సమస్థితి



మహిళా మండలి సభ్యులు, స్కూల్ ఏవో విజయ్ శేఖర్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బోగోలుమండలంలో" కిశోరీవికాసం" మండలస్థాయిశిక్షణకార్యక్రమం







(శుభోదయం న్యూస్) : కావలిఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోనిబోగోలు మండలం వెలుగు కార్యాలయంసమావేశంమందిరంలోబుధవారం కావలిఐసిడిఎస్ ప్రాజెక్ట్ అదనపు సిడిపిఓ శారదఅధ్యక్షతన మండలస్థాయి" కిశోరీవికాసం" ఒకరోజుశిక్షణాకార్యక్రమం నిర్వహించడంజరిగింది. కార్యక్రమంలో కిశోరీబాలికలు ఎదుర్కొంటున్న లింగవివక్షత, సంపూర్ణఆహారము, ఆరోగ్యం, నాణ్యమైనవిద్య, వ్యక్తిగత రుతుస్రావపరిశుభ్రత, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలను అరికట్టడం, ఆత్మరక్షణనైపుణ్యం అనేఅంశాలపై అంగనవాడి కార్యకర్తలకు, మహిళాసంరక్షణ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలకు శిక్షణఇచ్చి క్షేత్రస్థాయిలోబాలికలకు పై అంశాలపైఅవగాహన కలిగించాలనితెలిపారు. పై కార్యక్రమంలో తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు, విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ, అంబేద్కర్ గురుకుల పాఠశాలప్రిన్సిపాల్ పద్మావతి, వెలుగుప్రాజెక్ట్ ఏపిఎం నవీన్, ఉపాధిహామీ ఎపిఓ శ్రీనివాసులు, ఐసిపిఎస్ మంజుల, బోగోలు మండలసూపర్వైజర్లు కోటేశ్వరి, సుభాషిని, సుప్రజ అంగన్వాడి సహాయకులుతదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్స్ మెకానిక్స్ కు అండగా ఉంటా ఎమ్మెల్యే ఇంటూరి

## కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, అర్బ్ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని ఇస్లాంపేట, షాదీఖానా నందు కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు.బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని తెలిపారు.బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం




జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.కందుకూరు పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూపర్ అసోసియేషన్ అధ్యక్షులు డి ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## : ఘనంగా గొల్లమూడి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుక



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) : సింగరాయకొండ మండలం పాకల గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో గొల్లమూడి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని యువ తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ముందుగా భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమాన్ని ముందుండి వ్యవహరించిన కొడవలూరి సాయి కి తెలుగుదేశం కార్యకర్తలు మరియు గ్రామస్తులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు కృషి చేస్తాం: ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ



(మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ) వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్) : శ్రీతులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు.బుధవారం శ్రీతులసి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సెయింటాన్స్ గర్ల్స్ హై స్కూల్, సెయింట్ గ్జేవియర్ బోయ్స్ హై స్కూల్స్ నందు పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ వారిచే రూపొందించబడిన పదవతరగతి స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ట్రస్ట్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తుందని దానిలో భాగంగా ఎస్టియువారిచే రూపొందించబడిన స్టడీ మెటీరియల్ ను అందించుటకు మా సంస్థ సహకారం అందిస్తుందని, విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి స్కాలర్షిప్లు కూడా అందిస్తామని,పరీక్షల సమయంలో రెండు నెలల పాటు పోషకాహారం కూడా అందిస్తామని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు జే గంగాధర్ బాబు మాట్లాడుతూ 300 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ మెటీరియల్ అందజేయడం జరిగిందని,ఇవి విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో రూపొందించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్టీయూ నాయకులు కృష్ణా నాయక్,ఎక్స్ మాస జాన్,డేవిడ్ విల్సన్,గోవిందరావు,తాటి భాస్కరబాబు, కెనడీ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం రామారావు,యు. తామసమ్మ, క్రాంతి కుమార్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారిక జయంతిగా ప్రకటించడంపై హర్షం

### టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర





శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్) : మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు శ్రీవడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక జయంతిగా ప్రతి ఏటా నిర్వహించాలని జీవో విడుదల చేయడంపై తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి స్టేట్ మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్రలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం వడ్డే వెంకట్, పల్లపు మహేంద్ర లు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకి అధికారిక జీవో విడుదల చేసిందన్నారు. ఈ నిర్ణయం పై రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి కృషిచేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకి తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## సోంపాల్యం నాగభూషణ జన్మదినాన్ని ఘనంగా జరుపుకుందాం

### – రజక సంఘ సాధికారిక నియోజవర్గ నాయకుడు మీరాసి వేమనారాయణ




తనకల్లు ,మండల రిపోర్టర్, రవీంద్ర (శుభోదయం న్యూస్)నేడు జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ పుట్టినరోజు సందర్భంగా మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న మీరాశి వేమనారాయణ బాలినేని రవి బుధవారం పత్రికా మూలకంగా తెలిపారు.మీరాసి వేమనారాయన మాట్లాడుతూ::-తనకల్లు మండలంలో పుట్టినరోజు సందర్భంగా స్థానిక 30 పడకల ఆసుపత్రి లో ఉదయం 10 గంటలకు పాలు బ్లడ్ పండ్లు పంపిణి మరియు సి.జి గురుకుల పాఠశాల నందు పూల మొక్కలు నాటే కార్యక్రమం సాయంకాలం ఐదు గంటలకు కొక్కంటి క్రాస్ హెడ్ క్వార్టర్ లో కేక్ కటింగ్ ఉంటుంది కావున ఈ కార్యక్రమానికి తనకల్లు మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరవుతారని మనసారా కోరుకుంటున్నాము అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కొట్టి రమణ, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,నియోజకవర్గం రజిక సంగం సాధకారిత కమిటీ అధ్యక్షులు మీరాసి వేమనారాయణ, ఎస్సి సంఘ నాయకుడు బాలినేని రవి,గౌనోరి గోపి,తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా డాక్టర్ సాయి కాళేశ్వర్ జయంతి

### షిరిడీ సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విదేశీ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య(శుభోదయం న్యూస్ )పెనుకొండ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అధినేత దివంగత డాక్టర్ సాయికాళేశ్వర్ 52వ జయంతి సందర్భంగా బుధవారం శివసాయి మందిరం ఆవరణలో షిరిడీ సాయి గ్లోబల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ శిల్ప ఆధ్వర్యంలో విదేశీయులచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



సాయికాళేశ్వర్ చిత్రపటం వద్ద శిల్ప తో పాటు ఆమె కుమార్తె నవ్యశ్రీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐదు రోజులు పాటు చెవి, ముక్కు, గొంతు, చర్మ, దంత చికిత్సలు,కీళ్ళ నొప్పులు తదితర జబ్బులకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా మందులు, అందిస్తున్నామన్నారు. వినికిడి లోపం వున్నవారికి ఖరీదైన వినికిడి పరికరం అందజేస్తున్నామని, అదేవిధంగా కంటి అపరేషర్లు నిర్వహిస్తు వారికి కంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. ఇదిలావుండగా మొదటి రోజు వైద్య శిబిరంలో 34 మందికి వినికిడి పరికరాలు, చెవి ముక్కు గొంతు పరీక్షలు 126 మందికి నిర్వహించారు. 100 మందికి చర్మ వ్యాధులకు సంబంధిన పరీక్షలు, 60 మందికి పంటి పరీక్షలు,60 మందికి ఫిజియోథెరపి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది చిట్టిబాబు, హరి, బాబు, విదేశీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని విజయవంతం చేయండి

### ప్రభుత్వం అధికారిక జయంతిగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

### శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్ )స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఈనెల 11న జరుగుతున్న విషయం తెలిసిందే వడ్డే ఓబన్న జయంతిని వడ్డెర కులస్తులందరూ కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట వడ్డే అంజనప్ప పిలుపునిచ్చారు. బుధవారం అంజనప్ప కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని దీనికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ , హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి విశేష కృషి చేస్తున్నారని వారందరికీ వడ్డెర కులస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే వడ్డెరలకు వంద శాతం న్యాయం జరుగుతుందని అంజనప్ప ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ శ్రీనివాసులు,పరిగి హనుమయ్య, దుర్గ నవీన్, గుట్టూరు యల్లప్ప, రాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ మనోహర్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఎం మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు.అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. అవుట్ పేషెంట్స్ తో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల మందుల నిలువలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ ఉమామహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తల దాడికి నిరసనగా జిల్లా పార్టీ పిలుపుమేరకు వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, రాస్తారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ న్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడిగే ఆనంద్, బచ్చు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కణతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, మైసొల్ల మచ్చగిరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, మండల కార్యదర్శిలు ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువ మోర్చా జిల్లా పదాధికారులు బుంగమట్ల మహేష్, రేగూరి అమరేందర్, దంతూరి అరుణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆ మనగంటి శివ, కీర్తి వెంకటేశం, బిక్షం, శీను,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలితో సమావేశమైన అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఆఫీసులో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి తో అమిన్ పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సమావేశమయ్యారు. అమీన్పూర్ మండలంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాల కొరకు మండలంలోని ప్రజల సమస్యల కొరకై జిల్లా అధ్యక్షురాలుతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఇటీవలే సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కుంటి మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ప్యాట భాస్కర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బక్క సత్యనారాయణ ముదిరాజ్, వారి కార్యవర్గాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని అన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కార్యదర్శి జిన్నారం సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారి కుంటి రవి ముదిరాజ్, చిరుమని శ్రీనివాసుముదిరాజ్ సభ్యులుఊసన్న ఆంజనేయులు, శివంపేట ఆంజనేయులు, ప్యాట వీరేష్,చిరుమని దుర్గేష్, చిన్న నరసింహులు, కుంటి భాషయ్య, మసిరెడ్డిపల్లి పెంటయ్య, కుంటి శేఖర్, జిన్న వెంకటేష్, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు దేవేందర్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, మొగులయ్య, సూర్యనారాయణ, బండాల భాస్కర్, ఆంజనేయులు యాదవ్, నల్తూరు యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీలో హజ్రత్ తాజుద్దీన్ దర్గాలో చర్చ్ ప్రార్థనలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకుర్



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీ లోని హజ్రత్ తాజుద్దీన్ దర్గా ని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం జరిగింది.




అనంతరం సప్తగిరి కాలనీ చర్చ్ లో ప్రార్థనలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్.

## పి ఆర్ టి యు టి ఎస్ క్యాలండర్ ను ఆవిష్కరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్) పి ఆర్ టి యు టి ఎస్ కాలమానిని ని రామగుండం నియోజకవర్గం ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఘనంగా ఆవిష్కరించారు. పి ఆర్ టి యు టి ఎస్ రామగుండం మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలమానిని ఆవిష్కరించి ఉపాధ్యాయుల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.స్థానికంగా ఉపాధ్యాయులకు గల సమస్యలన్నీ పరిష్కరించగా గత కొన్ని సంవత్సరాలుగా జరగని బదిలీలు, పదోన్నతులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసిందన్నారు. అదే విధంగా 2024 డి ఎస్ సి ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకం చేసిందన్నారు.317 జి ఓ పై కేబినెట్ సబ్ కమిటీ వేసి వెంటనే బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణ మూర్తి,రామగుండం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, రఘుబాబు అంతర్గాం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుల సతీష్ కుమార్, జనార్దన్ రావు, రాష్ట్ర నాయకులు వెంకట లక్ష్మి,రామ లక్ష్మి, అంజన్ కుమార్, రామన్న, దాసరి రఘు,శంకరయ్య, సూర్యనారాయణ, రమేష్,దీటి శ్రీనివాస్, రాచెర్ల శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, తిరుపతి, నాగరాజు, కిష్టయ్య సృజన తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం



మోత్కూర్ మండల రిపోర్టర్: (శుభోదయం న్యూస్) :యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కోల నర్సయ్య గారి తల్లి కమలమ్మ గారు(90) మరణించడం జరిగింది, వారి పార్థివ దేహానికి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి.వారి వెంట మోత్కూర్, అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, అడ్డగూడూరు మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల రైతు బంధు మాజీ కోఆర్డినేటర్ కొండ సొమ్మల్లు, గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేవసరి రాములు, , పనస రాములు, మాజీ వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఉదయ్ కుమార్ రెడ్డి, మామిడి వెంకటేష్, ఎలుగు మచ్చ గిరి, దేవసరి ఎల్లయ్య, కోల మహేష్, ముంత మల్లికార్జున్, కోల మధు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండల్ వెల్లట్ల గ్రామం నందు హై స్కూల్ ఉన్నత పాఠశాల నందు సమాచార హక్కు చట్టం 2005 పైన ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన మేరకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా సలహాదారుడు లింగమయ్య మాట్లాడుతూ పారదర్శకత, జవాబు దారితనం ఉండాలని తెలియజేస్తూ, అట్లాగే ఉపాధ్యాయులు కొంగల వెంకటి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వజ్రాయుధం, బ్రహ్మాస్త్రం లాంటిది తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూంపల్లి పాఠశాలలో పల్లె దవాఖాన
## భూంపల్లి గ్రామంలో పల్లె దావఖాన నిర్మించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న స్పోర్ట్స్ రూంలో పల్లెదవ ఖానా ఉంది. పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్ పల్లె దావఖాన కు వాడుకుంటున్నారని, అంతేకాకుండా భూంపల్లి గ్రామంలో పల్లె దవఖాన నిధులు మంజూరయ్యాయని గ్రామస్తులు పేర్కొన్నారు. కానీ ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని అయోమయంలో గ్రామస్తులు ఉన్నారు. గత ప్రభుత్వం ఆయాంలో నిధులు మంజూరైన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ స్పోర్ట్స్ రూంలో పల్లె దావఖాన్ ఉన్నది. కానీ అది విద్యార్థులకు స్పోర్ట్స్ రూమ్ అవసర పడుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. ఇందులో ఫర్నిచర్ కూడా పట్టడం లేదని హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు అంటున్నారు. అధికారులు స్పందించి భూంపల్లి గ్రామంలో పల్లె దావఖాన నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. అంతేకాకుండా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి భూంపల్లి లో హెల్త్ సబ్ సెంటర్ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో విష జ్వరాలతో చిన్నారులు చనిపోవడం మరియు వారికి సరపడా ఫర్నిచర్ లేకపోవడంతో ఇబ్బంది అవుతుందని హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు అంటున్నారు.

## డ్రైవర్ రాము కి రావలసిన వేతనం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్చెరు (శుభోదయం న్యూస్) :పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది. "మోనో తరిలం కంపెనీ" లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ రాము ని ఇబ్బంది పెట్టరు. రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు.. డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది. డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రిక గ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియన్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశానికి.... ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు




శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, సంగం సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-8తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు. దివ్యాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అలింకో వారి సౌజన్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎంపికైన 198 మంది దివ్యాంగులకు రూ. 27.50 లక్షల విలువ గల ట్రై సైకిళ్లను. బ్యాటరీ సైకిళ్లను. చేతి కర్రలు. వినికిడి పరికరాలను మరియు ఇతరత్రా సహాయ ఉపకరణాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు సంక్షేమ శాఖ వారితో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు ప్రశంస పత్రాలతో పాటు బహుమతులను కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విజయ రమణరావు అందజేశారు.ఈ సందర్భంగా. ఎమ్మెల్యే విజయరమణ రావు.మాట్లాడు తు పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వెన్నంటే ఉంటుందని పెద్దపల్లి నియోజకవర్గంలో వరుసగా దివ్యాంగులకు అవసరమైన శిబిరాలను ఏర్పాటు చేసి వారందరికీ అనుగుణమైన పరికరాలను అందిస్తామని అలాగే అవసరమైతే దాతల సహకారం తీసుకొని అర్హులైన వారందరికీ సహాయ ఉపకరణాలను అందిస్తామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని అందరూ ప్రభుత్వ దవాఖానకు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రాంత ప్రజల సౌకర్యార్థం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు నవీకరించడానికి ప్రభుత్వం నుండి రూ. 51 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక హంగులతో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు డి. డబ్ల్యు.ఓ.వేను గోపాల్. శాఖ పరమైన అధికారులు. ప్రభుత్వ అధికారులు. మార్కెట్ కమిటీ చైర్మన్. పట్టణ కౌన్సిలర్లు. కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికీ ఎంపీ కృషి సీసీ రోడ్లకు నిధులు మంజూరు



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి (శుభోదయం న్యూస్) :మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాపన్నపేట మండలం,ఏడుపాయల వనదుర్గా క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తున్నారని భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు అన్నారు.బుధవారం పాపన్నపేటలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు.మండల పరిధి లోని ముద్దపూర్, అర్కెల,తమ్మాయిపల్లి, సీతానగరం,అన్నారం ,మల్లంపేట,పాతలింగాయిపల్లి, నామాపూర్,గాజులగూడెం,గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం గ్రామాలకు రూ.45 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.ఈసందర్భంగా భాజపా నాయకులు సత్యనారాయణ,వడ్ల సంతోష్,భాగేష్,గౌస్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జనవరి-8:జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రోజున జిల్లా ఇరిగేషన్ అధికారులుతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల.నీటి నిల్వలు. పంటల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని.జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని.అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని.వారబంధి ద్వారా జోన్ 1,జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని,మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని.కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం,ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని. వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందనీ.జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగిందనీ గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని.అదే రంగధామునీ పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని.ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి.ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని. ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని. గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి, మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని. దాని పై వారు కూడా సానుకూలంగా స్పందించారని. ఇట్టి సమావేశంలో రైతులను కూడ పాల్గొనీ వారి సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని. గత ప్రభుత్వంలో రైతుల సూచనలు కనీసం పట్టించుకోలేదని.కానీ ప్రస్తుతం మన ప్రభుత్వంలో వారి సూచనలు కూడా పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్తమని.రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదని. ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## పోగొట్టుకున్న చరవాణీల అందజేత...




పాపన్నపేట, మండల రిపోర్టర్-రవి,(శుభోదయం న్యూస్): ఇటీవల వివిధ ప్రాంతాలలో చరవాణీలను పోగొట్టుకున్న మండలానికి చెందిన ఇద్దరు బాధితుల ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం ఠాణాలో బాధితులకు చరవాణీలను అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.

## అంగరంగ వైభవంగా జరిగిన అల్లూరు పోలేరమ్మ జాతరలో పాల్గొన్న....
### జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్అళహరి సుధాకర్



నెల్లూరు జిల్లా, (శుభోదయం న్యూస్) : కావలి నియోజకవర్గం, అల్లూరు మండలంలో లోని అల్లూరు గ్రామదేవత-పోలేరమ్మ జాతర ప్రతీ యేటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ రోజు నెల్లూరు జిల్లా మినిస్టర్, ఎంపీ , ఎమ్మెల్యే లు మరియు ముఖ్యనాయకులను ఆహ్వానించి, పోలేరమ్మ సన్నిధిలో వేద పండితులవేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలుకగా, కావలి ఎమ్మెల్యే శ్రీ కావ్య కృష్ణారెడ్డి గారు ఘనంగా మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారిని, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే %డ వఞ%-మినిస్టర్ శ్రీ సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని, కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ అళహరి సుధాకర్ గారిని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ,వారి సతీమణి కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి ప్రశాంతి రెడ్డి గారిని శాలువాతో సత్కరించి వారికి ప్రసాదాలు అందజేశారు. తదుపరి జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో జనసేన అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ తో పాటు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో అళహరి సుధాకర్ గారు కావలి ఎమ్మెల్యే తో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా కలెక్టర్ గారిని కలిసిన కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు
### రికార్డులు మాయమైనట్లు నిర్ధారణ -అయినా సరే కొనసాగుతున్న త్రిసభ్య కమిటీ విచారణ




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో సింగరాయకొండ గ్రామపంచాయితీలో భారీ స్థాయిలో జరిగిన అవినీతి అవకతవకలను నిగ్గు తేల్చేందుకు కలెక్టర్ ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ వారికి విచారణ సమయంలో 27-12-2024 తేదీన అవినీతి అవకతవకలకు సంబంధించి యావత్తు రికార్డులు లేవని తేల్చినప్పటికీ సదరు ఈ విషయాన్ని త్రిసభ్య కమిటీ అధికారులు కలెక్టర్ దృష్టికి తెలపకుండా 10 రోజులు పైగా కాలక్షేప కాలయాపన విచారణ చేస్తూ సమస్యను మరింత జటిలమయ్యేలా వ్యవహరిస్తున్నారు.సింగరాయకొండ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అవకతవకలపై అనేకసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్దిష్టమైన ఆధారాలతో జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా అవినీతి జరిగినది వాస్తవం అని అధికారులు నిగ్గు తేల్చి సర్పంచ్ తాటిపర్తి వనజ పై పాక్షికమైన చర్యలు తీసుకొని పరిపూర్ణమైన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు, ఈ విషయాన్ని 16-12-2024 తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి నిర్దిష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది, వెంటనే కలెక్టర్ విచారణ నిమిత్తం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, 2021 ఏప్రిల్ నెల నుండి 2024 డిసెంబర్ నెల వరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అవకతవకలపై నిగ్గు తేల్చే బాధ్యతను త్రిసభ్య కమిటీకి కలెక్టర్ గారు అప్పజెప్పారు. విచారణకు నాలుగు రోజులు ముందు త్రిసభ్య కమిటీ అధికారులు 2021 నుండి 2024 సంవత్సరం వరకు గ్రామపంచాయతీకి సంబంధించిన యావత్తు రికార్డులను 27-12-2024 నా గ్రామపంచాయతీలో జరిగే త్రిసభ్య కమిటీ విచారణ సమయంలో అధికారుల ముందు ఉంచాలని విచారణ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి ఉన్నారు, విచారణ సమయంలో త్రిసభ్య కమిటీ అధికారులకు గ్రామపంచాయతీ సిబ్బంది అవినీతి అవకతవకలకు సంబంధించిన యావత్తు రికార్డులు లేవని చెప్పారు, రికార్డులు లేని విషయాన్ని త్రిసభ్య కమిటీ అధికారులు జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయకుండా కేవలం %ఞూా% కి మాత్రమే చెప్పి విచారణను కొనసాగించారు, ఇది గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అవకతవకలను నిగ్గు తేల్చే విధంగా కాకుండా కేవలం కాలక్షేపం కాలయాపన చేస్తున్నట్లుగా త్రిసభ్య కమిటీ అధికారుల పనితీరు కనిపిస్తుంది.గ్రామపంచాయతీలో భారీ స్థాయిలో నిధులు దుర్వినియోగం అయినట్లు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్దిష్టమైన ఆధారాలతో ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించిన రికార్డులు మాత్రమే మాయం కావడం పంచాయతీలో అవినీతి జరిగింది అనేదానికి నిదర్శనం అవుతుంది. గత విచారణ అధికారులు గ్రామపంచాయతీలో అవినీతి జరిగింది వాస్తవమే అని నిర్ధారించి, సర్పంచ్ పై చర్యలకు సిఫార్సు చేసి ఉన్నారు, ప్రస్తుత త్రిసభ్య కమిటీ అధికారులు రికార్డులు లేవని చెబుతున్నారు, అయినప్పటికీ త్రిసభ్య కమిటీ అధికారులు గత పది రోజులకు పైగా రికార్డు లేకుండానే విచారణ చేయడం చిత్ర విచిత్రంగా ఉంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు, తప్పు చేసిన వారిని శిక్షించే విషయంలో అధికారులు మీనమేశాలు లెక్కిస్తున్నారు, ఈ విషయాలపై బుధవారం జిల్లా కలెక్టర్ గారిని కలిసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అవినీతికి పాల్పడిన సర్పంచ్ తాటిపర్తి వనజపై అదే విధంగా సర్పంచ్ అవినీతికి సహకరిస్తు కొమ్ముకాస్తున్న అధికారులు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈరోజు జిల్లా కలెక్టర్ గారిని కలిసిన జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, సీనియర్ జర్నలిస్టు సంగు వసంతయ్య, అత్యల సురేష్ బాబు, లింగంగుంట చంద్రవాస్, శనగర రాజేష్, మేళం శ్రీనివాసరావు, చిరంజీవి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట..! నలుగురు భక్తుల మృతి..!



తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా అపశృతి చోటు చేసుకున్నది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో నలుగురు భక్తులు మృతి చెందారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వరస్వామి క్షేత్రమైన తిరుమలలో ఈ నెల 10 నుంచి వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. అయితే, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు కల్పించడం సాధ్యం కాదని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనాల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఆయా కౌంటర్లలోనే టోకెన్లు జారీ చేస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే తిరుపతిలో బుధవారం రాత్రి టోకెన్ల కోసం భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తోపులాట జరిగింది. శ్రీనివాసం వద్ద తోపులాటలో తమిళనాడులోని సేలంకు చెందిన భక్తురాలు ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు.దాంతో వారిని స్థానికంగా ఉన్న ఉయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు చేసుకుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు టీడీపీ కల్పించనున్నది. కల్పించనున్నది. ఈ నెల 9న తిరుపతిలోని ఎనిమిది కేంద్రాల్లోని కౌంటర్లలో ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించిన టోకెన్లు జారీ చేస్తామని ప్రకటించింది. ఉదయం 5 గంటల నుంచి టికెట్లు జారీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాయంత్రం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం తరలివచ్చారు. దాంతో భక్తులు రోడ్లపై గుమిగూడకుండా పార్కులో సిబ్బంది వారిని ఉంచారు. భక్తులను పద్మావతి పార్క్ నుంచి క్యూలైన్లలోకి వదిలే సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో తమిళనాడులోని సేలానికి చెందిన మహిళా భక్తురాలు మృతి చెందింది. ఆమెతో పాటు మరో ముగ్గురు భక్తులు మృతి చెందినట్లు సమాచారం పలువురు అస్వస్థతకు గురవగా వారిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని మోహరించినట్లు టీటీడీ చైర్మన్ ప్రకటించినా.. తొక్కిసలాట చోటు చేసుకోవడం గమనార్హం.

# రప్పా రప్పా సరికొత్త రికార్డప్పా






## 32 రోజుల్లో రూ.1831 కోట్ల కలెక్షన్స్ సాధించిన పుష్ప 2

## 'బాహుబలి%-%2' వసూళ్లను అధిగమించిన పుష్పరాజ్

పుష్పరాజ్ ('పుష్ప' సినిమాలో అల్లు అర్జున్‌పాత్ర పేరు) అస్సలు తగ్గడం లేదు. వసూళ్ల విషయంలో రప్పా రప్పా అంటూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. కేవలం 32 రోజుల్లోనే 'పుష్ప 2 : ది రూల్' ప్రపంచ వ్యాప్తంగా రూ.1831 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించినట్లు మేకర్స్ ప్రకటించారు. అల్లు అర్జున్ , రష్మికా మందన్నా జోడీగా నటించిన చిత్రం 'పుష్ప 2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శ్రీలీల ప్రత్యేకపాటలో నటించారు. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా డిసెంబరు 5న విడుదలైంది. అయితే డిసెంబరు 4 నుంచి ప్రీమియర్స్ మొదలైన సంగతి తెలిసిందే. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా 12,500 స్క్రీన్ లలో 'పుష్ప 2: ది రూల్' విడుదలైంది. సినిమా రిలీజైన 32 రోజుల్లోనే రూ.1831 కోట్లు గ్రాస్ వసూలు చేసి, రూ.1810 కోట్లు వసూలు చేసిన 'బాహుబలి%-%2' సినిమా వసూళ్లను 'పుష్ప 2' అధిగమించి, సరికొత్త రికార్డును క్రియేట్ చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలా ఉంటే.. ఆమీర్‌ఖాన్ నటించిన హిందీ సినిమా 'దంగల్' ప్రపంచవ్యాప్తంగా రూ.2 వేల కోట్లకుపైగా వసూళ్లతో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే రూ.1831 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో 'పుష్ప 2: ది రూల్' నిలిచింది. కాగా బాక్సాఫీస్ వద్ద అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాల్లో మాత్రం 'పుష్ప 2: ది రూల్' మొదటి స్థానంలో నిలిచింది.




# 'రాజాసాబ్' డేట్ కు అజిత్ సినిమా..!

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "ది రాజాసాబ్". సూపర్ నేచురల్ అంశాలతో కూడిన రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్టైనర్ ఇది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాని 2025 సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ 10న గ్రాండ్ గా రిలీజ్ చేస్తామని చాలా రోజుల క్రితమే మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు దీనికి పోటీగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీని విడుదల చేయనున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా చిత్రం "గుడ్ బ్యాడ్ అగ్లీ". మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఈ భారీ సినిమా రూపొందుతోంది. దీనికి 'మార్క్ ఆంటోనీ' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందు నుంచీ ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని మేకర్స్ చెబుతూ వచ్చారు. అయితే అజిత్ నటిస్తున్న 'విదా ముయార్చి' మూవీ రేసులోకి రావడంతో వెనక్కి తగ్గారు. ఆ సినిమా కూడా పొంగల్ కు రావడం లేదు. ఈ సంగతి అటుంచితే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాన్ని ఏప్రిల్ 10న థియేటర్లలోకి తీసుకొస్తామని చిత్ర యూనిట్ తాజాగా అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్టర్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది. అయితే ఆల్రెడీ ఏప్రిల్ 10వ తేదీన 'ది రాజా సాబ్' సినిమా వస్తుందని ప్రకటించగా.. ఇప్పుడు అదే డేట్ కు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాని లాక్ చేయడం ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ సినిమా రాదని క్లారిటీ వచ్చిన తర్వాతే మైత్రీ టీమ్ రిలీజ్ డేట్ ను ప్రకటించి ఉంటారనే కామెంట్లు కూడా వస్తున్నాయి. రాజాసాబ్ సినిమాకి సీజీ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల విడుదల ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రీసెంట్ గా సిద్ధూ జొన్నలగడ్డ 'జాక్' చిత్రాన్ని అదే రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని వెల్లడించారు. ఇప్పుడు అజిత్ మూవీ కూడా రేసులోకి వచ్చింది. ఇప్పటికైతే ఒకే తేదీకి మూడు సినిమాలు షెడ్యూల్ చేయబడ్డాయి. రానున్న రోజుల్లో వీటిల్లో మార్పులు ఉంటాయేమో చూడాలి. మాస్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా "గుడ్ బ్యాడ్ అగ్లీ" సినిమా తెరకెక్కుతోంది. ఇందులో అజిత్ కుమార్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకూ జీ, పూర్ణా మార్కెట్, ఎంతవాడు గానీ, గ్యాంబ్లర్, విదాముయార్చి వంటి చిత్రాల్లో నటించారు. సునీల్, అర్జున్ దాస్, రాహుల్ దేవ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మూవీ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇది నిర్మాతలకు ఫస్ట్ తమిళ్ ప్రాజెక్ట్. దాదాపు రూ. 270 కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ సినిమా టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ కు ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి.

# గేమ్ ఛేంజర్.. టార్గెట్ ఎంతంటే?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సోలోగా నటించిన లేటెస్ట్ మూవీ గేమ్ ఛేంజర్.. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ గా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన ఆ సినిమా.. తెలుగు, తమిళం, హిందీలో జనవరి 10వ తేదీన థియేటర్లలో సందడి చేయనుంది. / శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్ తో రూపొందించిన గేమ్ ఛేంజర్ పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహించారు. సాంగ్స్, టీజర్, ట్రైలర్ తో మంచి హైప్ క్రియేట్ చేశారు. సినిమా కచ్చితంగా హిట్ అవుతుందని, తాను- శంకర్ కమ్ బ్యాక్ ఇస్తామని దిల్ రాజు ధీమా వ్యక్తం చేశారు. అయితే గేమ్ ఛేంజర్ ను దిల్ రాజు.. దాదాపు రూ.300 కోట్ల బడ్జెట్ తో నిర్మించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రూ.250 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఆ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ పూర్తి చేయాలంటే బాక్సాఫీస్ వద్ద రూ.400-450 కోట్ల గ్రాస్ వసూలు చేయాల్సి ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నార్త్ లో బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల గ్రాస్ సాధించాల్సి ఉందని చెబుతున్నారు. మౌత్ టాక్ బాగుంటే గానీ అక్కడ అంత మొత్తంలో వసూలు చేయడం సవాలేనని అంటున్నారు. పుష్ప 2 సినిమా మాదిరి హిందీ బెల్ట్ ?లో విజృంభిస్తే భారీ వసూళ్లను గేమ్ ఛేంజర్ రాబట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు ట్రేడ్ పండితులు. తమిళనాడు, కర్ణాటక, కేరళలో కూడా గేమ్ ఛేంజర్ మంచి పనితీరు కనబరచాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రూ.130 కోట్లు వసూళ్లు చేయాలని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ సంక్రాంతి పండగ సీజన్, రామ్ చరణ్ స్టార్ డమ్, శంకర్ స్టోరీ టెల్లింగ్ కలిసి వస్తే.. మూవీకి పాజిటివ్ టాక్ వస్తే.. బ్రేక్ ఈవెన్ టార్గెట్ పూర్తవ్వడం ఈజీ. ఇక గేమ్ ఛేంజర్ విషయానికొస్తే.. రామ్ చరణ్ తో పాటు బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకాంత్, నాజర్, సునీల్, సముద్రఖని, ఎస్ జే సూర్య తదితర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మరి గేమ్ ఛేంజర్ మూవీ ఎలాంటి విజయం అందుకుంటుందో వేచి చూడాలి.




# గూఢచారి 2: సీక్రెట్ మిషన్ లో టాలెంటెడ్ బ్యూటీ



అడివి శేష్ హీరోగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గూఢచారి 2'. 'గూఢచారి'కి సీక్వెల్ గా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇక వినయ్ కుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి అడివి శేష్ కథ అందించారు. పాన్ ఇండియా రేంజ్ లో రెడీ అవుతోన్న ఈ ప్రాజెక్ట్ ని మొదటి సినిమా కంటే మూడు రేట్లు ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. పీపుల్స్ మీడియాతో పాటుగా అభిషేక్ అగర్వాల్, ఏకే ఎంటర్టైన్మెంట్స్ కూడా ఇందులో భాగం కావడం విశేషం. కచ్చితంగా అడివి శేష్ 'గూఢచారి 2'తో కూడా ఆడియన్స్ ని థ్రిల్ చేస్తాడని అనుకుంటున్నారు. మూవీ షూటింగ్ ఎప్పుడో స్టార్ట్ అయ్యింది. అయితే కొన్ని కీలక పాత్రల కోసం కొంతమంది టాలెంటెడ్ నటీనటులను తీసుకుంటున్నారు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బిని కీలక పాత్ర కోసం ఎంపిక చేసినట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అడివి శేష్ తో కలిసి ఆమె ఉన్న ఫోటోని షేర్ చేసి అఫీషియల్ గా వామికా ఈ చిత్రంలో భాగమైనట్లు చెప్పారు. ఫీమేల్ లీడ్ కోసమే ఆమెని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. 2007లోనే నటిగా కెరియర్ స్టార్ట్ చేసిన వామిక గబ్బి ఆరంభంలో సైడ్ క్యారెక్టర్స్, ఫ్రెండ్ రోల్స్ చేస్తూ వచ్చేది. తరువాత లీడ్ యాక్టర్ గా మారింది. తెలుగులో ఆమె సుధీర్ బాబుకి జోడీగా 'భలే మంచి రోజు' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కమర్షియల్ హిట్ అయ్యింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఆ సినిమా తెరకెక్కింది. తరువాత తమిళంలో ఓ చిత్రంలో నటించింది. అయితే ఈ బ్యూటీ ఎక్కువగా పంజాబీ, హిందీ సినిమాలలోనే నటిస్తోంది. రీసెంట్ గా హిందీలో రిలీజ్ అయిన 'బేబీ జాన్' చిత్రంలో వామికా గబ్బి హీరోయిన్ గా చేసింది. అయితే ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ కాలేదు. ఇప్పుడు ఊహించని విధంగా ఏకంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన 'గూఢచారి 2'లో లీడ్ యాక్టర్ గా ఎంపిక కావడం విశేషం. కచ్చితంగా ఈ సినిమా ఆమెకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చే అవకాశం ఉందని అనుకుంటున్నారు. అడివి శేష్ ఈ ప్రాజెక్ట్ పైన చాలా నమ్మకంతో ఉన్నారు. మేజర్ తో పాన్ ఇండియా రేంజ్ లో సూపర్ సక్సెస్ అందుకున్న అడివి శేష్ 'గూఢచారి 2'తో మరో గ్రాండ్ విక్టరీ అందుకోవాలని అనుకుంటున్నాడు. అందుకే బాలీవుడ్ క్యాస్టింగ్ ని ఈ మూవీ కోసం ఎంపిక చేస్తున్నారు. ఇక 'గూఢచారి 2' మూవీలో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. అతని పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ఇమ్రాన్ హష్మీ ఈ చిత్రంతో పాటు పవన్ కళ్యాణ్ పాన్ ఇండియా మూవీ 'ఓజీ'లో కూడా ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు.